प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

తేది : 08/01/2024

**ది నవ్ సర్జన్ పారిశ్రామిక పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్,అంకలేశ్వర్, భరూచ్ జిల్లా గుజరాత్ పై భారతీయ రిజర్వు బ్యాంకు ఆర్ధిక జరిమానా ( పెనాల్టీ ) విధింపు.**

పట్టణ సహకార బ్యాంకులు తమ డిపాజిట్లను ఇతర బ్యాంకులలో పెట్టేటప్పుడు, భారతీయ రిజర్వు బ్యాంకు, “సహకార బ్యాంకులు – డిపాజిట్లు వడ్డీరేట్లు, ” అనే అంశాల మీద ఇచ్చిన నిబంధనలను ఉల్లంఘించి నందుకు, మరియు కే.వై.సి నిబంధనలపై 2016 లో రిజర్వు బ్యాంకు వారు జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించినందుకు,మరియు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 26 A,(సెక్షన్ 56 తో కలిపి చదువుకొనేది) ని ఉల్లంఘించినందుకు ది నవ్ సర్జన్ పారిశ్రామిక పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్,అంకలేశ్వర్, భరూచ్ జిల్లా గుజరాత్ పై భారతీయ రిజర్వు బ్యాంకు తమ ఉత్తర్వు తేది 27నవంబర్ ,2023 ద్వారా ఆర్ధిక రు.2.00 లక్షలు ( అక్షరాల రెండు లక్షల రూపాయలు మాత్రమె ) ఆర్ధిక జరిమానా ( పెనాల్టీ ) విధించింది బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)( ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది చట్టబద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరుబ్యాంకు తమఖాతాదారులతో చేసుకున్న ఒప్పందాలు లేదా లావాదే వీల ప్రామాణికతలకు సంబంధించినది కాదు

**నేపధ్యము**

ఈ బ్యాంకు యొక్క 31-03-2022 తేది నాటి ఆర్థిక పరిస్థితి ప్రామాణికముగా రిజర్వు బ్యాంకు వారు చట్ట బద్ధ తనిఖీ నిర్వహించారు .ఆ తనిఖీ నివేదికను,ముప్పు(రిస్క్) అంచనాల నివేదిక మరియు తత్సంబంధిత పత్రములను పరిశీలించిన మీదట బహిర్గతమైన అంశాలు:

i) అంతర బ్యాంకుల స్థూల బహిర్గత మరియు కౌంటర్ పార్టీ పరిమితులను ఉల్లంఘించుట.ii) నిర్ణీత కాల పరిమితి లో చేయవలసిన, ఖాతాల ముప్పు వర్గీకరణ పై సమీక్ష చేయక పోవుట iii) నిబంధనల ప్రకారము పంపవలసిన డబ్బును "ఖాతాదారుల విద్య మరియు అవగాహన నిధికి(DEAF) పంపకపోవుట.

తదనుగుణంగా,పైన పొందుపరచిన అవకతవకలు జరిగినందులకు గాను, భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలు పాటించనందులకుగాను ఈ బ్యాంకుపై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వ వలసినదిగా బ్యాంకు కు నోటీసు ఇవ్వడమైనది. ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట,రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక పరమైన జరిమానాను విధించడమైనది.

యోగేష్ దయాళ్

చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన 2023-2024/1632